టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మంజుల దాసు
తెలంగాణ శనివారం, 05 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 343 పేజీలు 08 వెల : 6/-

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ

- మోడీవన్నీ అబద్ధాలే..
- 42 దేశాల్లో పర్యటించినా మణిపూర్ వెళ్లే ధైర్యం లేదు
- ఉగ్రవాదంపై అఖిలపక్షానికి ప్రధాని ఎందుకు రాలేదు?
- పాక్‌పై యుద్ధంలో ట్రంప్ వ్యాఖ్యల్ని ఖండించలేదు
- హైదరాబాద్‌కు కేంద్రం చేసిందేం లేదు
- మోడీ, అమిత్‌షా ఢిల్లీ నుంచి పారిపోయే రోజులు వస్తారు : సామాజిక సమరభేరిలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ప్రధాని నరేంద్రమోడీ చెప్పేవన్నీ అబద్ధాలేనని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఆయన చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతనే ఉండదని తీవ్రంగా విమర్శించారు. ఉగ్రవాదంపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని ఎందుకు రాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. 42 దేశాల్లో పర్యటించిన ఆయనకు స్వదేశంలోని మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించే తీరిక, ధైర్యం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను రోడ్ల పాలు చేసి విదేశీ నాయకులను కౌగిలించుకుంటున్న మోడీ, కేంద్ర హౌంమంత్రి అమిత్‌షా ఢిల్లీ వదిలి పారిపోయే రోజు వస్తుందని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన సామాజిక సమరభేరి సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతిపక్ష పార్టీలతో సహా యావత్ దేశం ఒక్కటిగా నిలబడిప్పటికీ ఆపరేషన్ సిందూర్‌ను మధ్యలో ఎందుకు ఆపారని ప్రశ్నించారు. పెహల్గాం ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదాన్ని అంతం చేస్తామంటూ పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించిన సర్కార్ వెనుకడుగు వేసిందన్నారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని మధ్యవర్తిత్వం ద్వారా తానే ఆపానని అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించుకుంటే ప్రధాని ఆ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదని తప్పుపట్టారు. ప్రధాని మోడీకి బీహార్ ఎన్నికల ప్రచారంపై ఉన్న ఆసక్తి దేశాన్ని కాపాడటంలో లేదని విమర్శించారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీది అనీ, ఆమెపై ఎన్ని వత్తిళ్లువచ్చినా లొంగకుండా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం అందించారని గుర్తుచేశారు. దేశభక్తి అంటే ఇందిరాగాంధీ చూపించిన తెగువేనన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, అనంతరం దేశ నిర్మాణం కోసం కాంగ్రెస్, గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసిందని తెలిపారు. నాడు, నేడు ఆర్ఎస్ఎస్, బీజేపీలు దేశం కోసం ఏం త్యాగాలు చేశాయని ప్రశ్నించారు. రాజ్యాంగంలో సోషలిజం, సెక్యులరిజం పదాలు లేకుండా చేస్తామనీ బీజేపీ బీరాలు పలుకుతున్నదనీ, వాటి జోలికొస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. మోడీ సర్కార్ విదేశీ విధానం శత్రువులను పెంచే విధంగా ఉందనీ, ఇప్పటికే చైనా, పాకిస్తాన్‌తో శత్రుత్వం ఉందన్నారు. ప్రస్తుతం నేపాల్ కూడా భారతదేశానికి దూరంగా జరుగుతున్నదని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో హైదరాబాద్‌కు 50కి పైగా ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థలను తీసుకొచ్చిందనీ, ఈ నగరానికి బీజేపీ ఏ చేసిందో స్పష్టం చేయాలని అన్నారు. మణిపూర్‌లో ప్రజలకు ధైర్యాన్ని కల్పించేందుకు రాహుల్‌గాంధీ ఆ రాష్ట్రంలో పర్యటించారని గుర్తు చేశారు. మోడీ ఎందుకు ఆ రాష్ట్రంలో కాలుపెట్టలేక పోతున్నారని ప్రశ్నించారు. భారత దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అందరం ఒక్కటిగా ముందుకు కదులుదామని

మిగతా 6లో..



## నెలాఖరులోగా నామినేటెడ్ పదవులు భర్తీ..

- ఇబ్బందులుంటే పార్టీ అంతర్గత వేదికల్లోనే మాట్లాడాలి
- తెలంగాణను మోడల్ స్టేట్‌గా తీసుకుంటున్నాం
- టీపీసీసీ పీఏసీ, విస్తృత సమావేశాల్లో ఖర్గే దిశానిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
"ఓ నలుగురు, ఐదుగురు ఎమ్మెల్యేలతో గ్రూపులు కడతాం.. ఏదో చేస్తామంటే భయపడతామా? నేను గానీ, రాహుల్ గాంధీ గానీ భయపడేది లేదు. ఇలాంటి ఒడిదుడుకులను కాంగ్రెస్ పార్టీ ఎన్నింటినో చూసింది. పార్టీ నేతలు ఇష్టారీతిన వ్యవహరిస్తే రాహుల్‌గాంధీ అస్సలు సహించరు. పార్టీ క్రమశిక్షణను తప్పి ప్రవర్తిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు" అని పార్టీ రాష్ట్ర నేతలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హెచ్చరించారు. పార్టీ నాయకులకు ఏమైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై మాట్లాడాలని, లేకుంటే తమకు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. బహిరంగంగా మాట్లాడి ప్రతిపక్షాలకు అస్త్రాలు ఇవ్వొద్దని సూచించారు. పార్టీ, ప్రభుత్వం, కొత్త, పాత నేతలు సమన్వయంతో, క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని చెప్పారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాలు, సలహా కమిటీల ఉమ్మడి, విస్తృత కార్యవర్గ సమావేశాల్లో ఖర్గే దిశానిర్దేశం చేశారు. ఇందులో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి పాల్గొన్నారు.

మిగతా 6లో..



## కాంగ్రెస్ దోపిడీకి తెలంగాణ అక్షయపాత్ర

- గ్యారంటీల అమలులో విఫలం బిసిలకు తీవ్ర అన్యాయం
- ఎస్‌సి, ఎస్‌టిలకు సంకెళ్లు.. భీం పేరుతో డ్రామా
- బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు
- నేడు పదవీ స్వీకారం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీలు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏహామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కుల గణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటా లో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ఈ సభ నిర్వహించేది సామాజిక న్యాయం కోసం కాదు, సామాజిక న్యాయానికి తూట్లు పొడవడానికేనని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయని విషయాన్ని మరిచినట్టుగా మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చారని అన్నారు. కానీ ప్రజల మనసులో

మిగతా 6లో..

## రాష్ట్ర పరిస్థితులపై కెసిఆర్ ఆరా

- పరామర్శకు వచ్చిన నేతలను అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ అధినేత
- యూరియా, ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు గురించి ఫీడ్‌బ్యాక్
- కెసిఆర్ సాధారణ పరీక్షల కోసమే ఆసుపత్రిలో చేరినట్లు బిఆర్ఎస్ అగ్రనేత కెటిఆర్ వివరణ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
సాధారణ వైద్య ప రీక్షల నిమిత్తం గురువారం యశోద ఆసుపత్రి లో చేరిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను పలువురు పార్టీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా తన ను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ ముఖ్యనేతల తో శుక్రవారం కెసిఆర్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రైతులకు యూరి యా, ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు, తదితర ప్రజా సమస్యలు.. వర్తమాన అంశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ నేతలు, ఉద్యమకారుల నుంచి కెసిఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. కెసిఆర్‌ను కలిసిన వారిలో కెటిఆర్, హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, జగదీష్‌రెడ్డి, వేము ల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు పార్టీ నేతలు ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆరోగ్య పరిస్థితిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. సాధారణ వైద్య పరీక్షల కోసం గురువారం సాయంత్రం ఆయన సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరారని తెలిపారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు పర్యవేక్షించేందుకు కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉండాలని వైద్యులు సూచించినట్టు చెప్పారు. ఎలాంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు లేవని, వైటల్స్ అన్నీ సాధారణంగానే ఉన్నాయని అన్నారు. కెసిఆర్ క్షేమం గురించి ఆరాతీస్తున్న అందరికీ కెటిఆర్ ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

## వలస కార్మికులు మనుషులు కారా..?:కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
పాశమైలారం పేలుడు ఘటనలో భయంకర పేలుడు జరిగి యాభై మందికి పైగా చనిపోతే రేవంత్ రెడ్డి మాత్రం సంఘటన స్థలానికి వెళ్లి ఫోటో షూట్ చేశారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆక్షేపించారు. సిగాచీ ఫ్యాక్టరీ పేలుడులో చనిపోయినవారి పట్ల రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అమానవీయం-, మృతదేహాలను కార్డ్ బోర్డ్ పెట్టెల్లో తరలిస్తున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. తమ వారి సమాచారం కోసం కుటుంబ సభ్యులు పోలీసుల కాళ్లపై పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ఘటనా స్థలంలో ఎంతమంది ఉన్నారన్న దానిపై కచ్చితమైన సమాచారం అందుబాటులో లేదని విమర్శించారు. కొవిడ్ సమయంలో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు వలస కార్మికులను వదిలేసినప్పుడు.. చాలా మంది హృదయాల్లో ప్రతిధ్వనించింది కెసిఆర్ పేరు మాత్రమేనని గుర్తు చేశారు. వలస కార్మికులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు, సమాన వాటాదారులు అని కెసిఆర్ చెప్పారని అన్నారు. వారికి ఉచితంగా రేషన్, సొంత ప్రాంతానికి రవాణా, వైద్య సదుపాయాలు కల్పించి గౌరవం, ఆశ కల్పించారని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బిసి ఘటనలో పరిహారం అందక 8 బాధిత కుటుంబాలు ఇంకా వేచి చూస్తున్నాయన్నారు. వలస కార్మికులు మనుషులు కారా..? చనిపోయిన వారికి కనీస గౌరవం ఇవ్వలేరా..? కెటిఆర్ ప్రశ్నించారు.



మిగతా 6లో..

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
05-07-2025
2

## అల్లూరి సీతారామరాజు కు ఘనంగా నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో నగరం లోని కోటగల్లిలో గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ మన్యం వీరుడు, పోరాట యోధుడు స్వతంత్ర సంగ్రామంలో గ్రామంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధైర్యశాలి, అనేక మందిని యుద్ధంలో నడిపించిన గొప్ప వీరుడు, గెరిల్లా పోరాట మార్గాన్ని ఎంచుకొని దెబ్బకు దెబ్బ అనే విధంగా ఆయుధాలను సమకూర్చి స్వతంత్ర పోరాటంలో విరోచితంగా పోరాడి అసలు బాసిన మహోన్నతమైన వ్యక్తి అల్లూరి అని తాను చివరిగా చనిపోయే ముందు వందేమాతరం అని నినదించి ప్రాణాలు విడిచిపెట్టిన పోరాటయోధుడని కొనియాడారు. వారి ఆశయాలను సాధించే దిశగా మనమందరం ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, పిల్లి శ్రీకాంత్, సుదర్శన్ రావు, అంజలి, రాజు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువుల నిల్వలు

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**
**ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ**
**తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల సందర్శన**
**మొక్కల నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలని**
**అధికారులకు మందలింపు**





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందు బాటులో ఉన్నాయని,ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డు లలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందు బాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన మదన్ పల్లి గ్రామ రైతు పి.ప్రభాకర్ ను కలెక్టర్ పలుకరించి,సరిపడా ఎరువుల అందుతున్నాయా అని ప్రశ్నించారు.తనకు 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, ప్రస్తుత ఖరీఫ్ లో సన్న రకం వరి ధాన్యం సాగు చేస్తు న్నానని రైతు తెలిపారు. అవసరానికి సరిపడా పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని, ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, రైతులు ఎవరు కూడా యూరియా సహా ఇతర ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పూర్తి స్థాయిలో స్టాక్ అందుబాటులో ఉందని, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరి స్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు.కలెక్టర్ మాక్లూర్ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యా లయాలను సందర్శించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ, ఆన్లైన్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించి, తహసీల్దార్ శేఖర్‌కు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, ఆమోదం తదితర అంశాల గురించి వాకబు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ జరి పించాలని,అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ లక్ష్మ రెడ్డిని ఆదేశించారు.చిన్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.35 ఇళ్లను మంజూరు చేయగా,16 మార్కింగ్ చేశామని, వాటిలో 4 బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి అయ్యా యని అధికారులు తెలిపారు. మంజూరీ పొందిన లబ్ధి దారు లందరూ ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందిం చాలని కలెక్టర్ సూచించారు. కాగా, అమ్రాద్ తండా కాలువ గట్టు మీద వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కల నిర్వహణ అస్త వ్యస్తంగా ఉండడాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ వన మహోత్సవం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంటే, క్షేత్ర స్థాయిలో నిర్వహణను సరిగా సంబంధిత అధికారులను మంద లించారు.ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మాక్లూర్ ఎంఆర్ఓ శంకర్, ఎండిఒ లక్ష్మారెడ్డి వ్యవసాయ అధికారిని పి.పద్మ, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీ ఒ ఓంకార్,సంబంధిత అధికారులు ఉన్నారు.

## చిన్నారికి ఆశీర్వచనాలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన వంకాయలపాటి అప్పారావు మనవడి అన్న ప్రసన్న సందర్భంగా పలువురు చిన్నారికి ఆశీర్వచనాలు అందజేసినారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి,కాంగ్రెస్ ఆలస్యం బసవయ్య,టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సిరి వేరు సైదులు,నెల్లూరు రమేష్,తోటకూరి హరీష్,చిట్టూరి నరేష్,అడపా రాంనర్సయ్య,నన్నక నాగేశ్వరరావుజి తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ వేగుచుక్క దొడ్డి కొమరయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జమీందారుల, నిజాం నిరంకుషత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న బడుగు బలహీన వర్గాల జాతికి ఆనాడు దొడ్డి కొమరయ్య మరణం ఒక వేగుచుక్కగా మారి అందరిని ఏకం చేసిందని బీసీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ విసునూరు దేశ్ముఖ్ జానకి ఆగడాలను అడ్డుకోవడానికి అప్పటివరకు శాంతియుతంగా చేస్తున్న నిరసనలు దొడ్డి కొమరయ్య మరణంతో రైతాంగ పోరాటంగా మారి జమీందారుల నిరంకుశ పాలనకు చరమాంకం పలికిందన్నారు. ఆ రోజు దొడ్డి కొమరయ్య మరణం తోనే ప్రజల్లో ఒక ఆలోచన మొదలైందని, ప్రజలందరూ ఏకతాటిపై రాగలిగారని, ప్రజలందరూ ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి విజయం సాధించగలిగారన్నారు. ఆయన మరణం పీడిత జనానికి ఒక దారి చూపెట్టింది, ఒక వేగుచుక్కగా మారిందని, దొడ్డి కొమరయ్య కేవలం ఒక వ్యక్తి కాదు వ్యక్తి కాదు తెలంగాణ పౌరుషానికి ప్రతీక అని కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఆనాటి నుంచి ఈనాటి వరకు ఏకం కావడానికి కారణం వారి త్యాగమే అని గుర్తు చేశారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సభలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నరాల సుధాకర్, బుస ఆంజనేయులు, దర్శనం దేవేందర్, కొయ్యాడా శంకర్, బసవసాయి, బగ్గలి అజయ్, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘాల్లో మండల వాసులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా చింతకాని మండల వాసులు గోగుల ఆదినారాయణ ,జిల్లా సహాయ కార్యదర్శిగా సింగారపు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ శుక్రవారం ఐలాపూర్, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖి చేశారు. కళాశాల లలో అధ్యాపకులు, సిబ్బంది హాజరు, విద్యార్థుల హాజరు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లు చిన్నయ్య, గంగారామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ కళాశాలలో మరింత మెరుగుగా అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల అనంతరం కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను మరింతగా పెంచేందుకుగాను అధ్యాపకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. పదవ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థిని కళాశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే అధ్యాపకులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారినీ ప్రోత్సహిస్తూ కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేట్ల చూడాలని అన్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థుల తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని అన్నారు.కళాశాలలో సిబ్బంది, అధ్యాపకుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ లతో పాటు సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే. రోశయ్య జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను జరిపారు. రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్, డి వై ఎస్ ఓ పవన్ కుమార్, ఇతర అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలి



**వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్షలో కలెక్టర్ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. ఈ విషయమై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరులో స్పష్టమైన మార్పు రావాల్సిందేనని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా వైద్యారోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. పీ.హెచ్.సీలు, సీ.హెచ్.సీలు,. హెల్త్ సబ్ సెంటర్ల వారీగా వాటి పనితీరును సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇదివరకటితో పోలిస్తే ప్రసవాల రేటు క్రమేణా తగ్గుతూ వస్తోందని అన్నారు. గర్భిణీ మహిళల వివరాల నమోదు పూర్తి స్థాయిలో జరగాలని, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఇటీవలి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా వెల్లడి అవుతోందని, అత్యవసరం అయితే తప్ప సిజేరియన్ చేయకూడదని, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా సాధారణ ప్రసవాల కోసం పూర్తి స్థాయిలో కృషి. చేయాలని హితవు పలికారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు చేస్తారని, మెరుగైన వైద్యం అందుతుందని ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా సంతృప్తికర సేవలు అందించాలని అన్నారు. సి.సెక్షన్ లు ఎక్కువగా జరుగుతున్న ప్రైవేటు నర్సింగ్ హోమ్ లు, ఆసుపత్రుల పై కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్యాధికారులు, ఆయా విభాగాల సిబ్బంది సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ సత్ఫలితాలు సాధించాలని సూచించారు. క్రమం తప్పకుండా తాను ప్రగతిని సమీక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాక్సినేషన్ నూటికి నూరు శాతం జరగాలని, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ, పనితీరు మెరుగు పరచుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల నూతన భవన నిర్మాణాల స్థితిగతులు, పనుల పురోగతి, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, సమకూర్చాల్సిన సదుపాయాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. సమీక్షలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, వివిధ విభాగాల వైద్యాధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## బిఎల్వోల పాత్ర అత్యంత కీలకం



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

ఎలక్షన్ కమిషన్ తెలంగాణ వారు కండక్ట్ చేసిన ప్రొజెక్టర్ ద్వారా బూత్ లెవెల్ అధికారులకు - సూపర్వైజర్లకు ట్రైనింగ్ లో భాగంగా ట్రైనింగ్ ఇన్చార్జి ఆఫీసర్ కర్ణాకర్ రెడ్డి చింతకాని మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో చిరకాని రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంద ర్భంగా మధుర నియోజక వర్గ ఎలక్షన్ ఇంచార్జ్ డిటి కరుణాకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బిఎల్వోల పాత్ర అత్యంత కీలకమని ప్రతి బిఎల్ఓ తమ విధిని సక్రమంగా నిర్వహించాలని, ఓటర్లకు అవగాన కల్పించాలని వివరించారు. అనంతరం ఎన్నికలకు ముందు రోజు, ఎన్నికలు జరిగే రోజు పని చేసే విధానం, ఇతర అంశాలపై శిక్షకులు వీరికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గం లెవెల్ ట్రైనర్, ఏఎల్ఎమ్టీస్, మాస్టర్ ట్రైనీస్ తోటకూరి శ్రీనివాస రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు జయ కృష్ణ ,రఘు బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు తదితరులు 50 మంది పాల్గొన్నారు.

# స్వతంత్ర కాంక్షకు స్ఫూర్తి,తెలుగు పౌరుషానికి ప్రదీప్తి అల్లూరి సీతారామరాజు

**రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు తులసీదాస్ పటేల్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వతంత్ర కాంక్షకు స్ఫూర్తి,తెలుగు పౌరుషానికి ప్రదీప్తి అల్లూరి సీతారామరాజు అని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు తులసీదాస్ పటేల్ అన్నారు. రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వతంత్ర వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని స్థానిక చంద్రశేఖర్ నగర్ కాలనీ లో గల కుమార్ గల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులపై ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షులు తులసీదాస్ పటేల్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ తరపున తెలుగుజాతికి సంబంధించిన మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. చిన్ననాటి నుంచి జాతిపై ప్రేమ, సొంత దేశం పట్ల సంఘీభావం కలిగిన సంఘసంస్కర్త అని, నేటి యువత రామరాజును ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని కోరారు. తదనంతరం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఇందులో భాగంగా సభ్యులందరూ విద్యార్థులందరికీ బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి భరత్ పటేల్, రాజ్కుమార్ సుబేదార్, డాక్టర్ అంకిత్ గర్వాల్, పాఠశాల ఇంగ్లీష్ టీచర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-07-2025)12_times of varha main (13-2).qxd 7/5/2025 6:39 AM Page 3



# జూరాల 14 గేట్లు ఎత్తివేత



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణానది పరీవాహక ప్రధాన జలాశయాలు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకళను సంతరించుకున్నాయి. శుక్రవారం ఆల్మట్టి జలాశయం పూర్తిస్థాయి మట్టం 129.72 టిఎంసిలకు గాను 90.91 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుంచి 94,767 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు 1,00,670 క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 37.646 టిఎంసిలకు గాను 30.98 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుండి 99,583 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 99,583 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. జూరాల జలాశయం 9.667 టిఎంసిలకు గాను 7.991 టిఎంసిల నీరు నిల్వ ఉంది. శుక్రవారం ఎగువ ప్రాంతం నుండి జూరాలకు 1,15,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా ప్రాజెక్టు 14 గేట్లు దిగువకు 95,566 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జూరాల కుడి, ఎడమ కాలువలు, బీమా లిఫ్ట్ 1, విద్యుత్ ఉత్పత్తికి, కోయిల్ సాగర్ సమాంతర కాలువలకు అన్నింటికీ కలిపి 1,27,659 క్యూసెక్కులకు వదులుతున్నట్లు జూరాల వరద నియంత్రణ కార్యాలయ అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టంతో కళకళలాడుతుండడంతో అక్కడి ప్రాజెక్టుల నుండి వస్తున్న వరద నీటితో జూరాల వద్ద జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకొని జూరాల ప్రాజెక్టులపై ఆధారపడి నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు...

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య కు బోధన్ పట్టణంలో నివాళులు అర్పించారు. అంబేద్కర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తెలంగాణ తొలి అమరుడు రైతాంగ సాయుధ పోరాట యోధుడని అన్నారు. పేత్తందారులకు రజాకార్లకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడినటువంటి మహోన్నతమైన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కురుమ సంఘం అధ్యక్షులు మేడి రవి,సాలూరు మండల బిజెపి అధ్యక్షులు ,మాజీ సర్పంచ్ రావుబాగంగాధర్ ,సొసైటీ డైరెక్టర్ అందాపూర్ రాజు ,అబ్బయ్య ,శంకర్ కోపర్గా ,సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# అకడామిక్ అంశాలపై ఒక రోజు కార్యశాల



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

స్థానిక గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నిజామాబాద్ లో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో గురువారం విద్యా రచనలు ప్రాజెక్ట్ నివేదికలు అనే అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ, పీజీ విద్యార్థులు పరిశోధన అంశాల పైన అవగాహన పెంపొందించుకుంటే ఉన్నత చదువులలో పరిశోధన పత్రాలను, పీహెచ్డీ థీసిస్ లను రూపొందించడం సులువవుతుందని అన్నారు. ముఖ్య వక్తలుగా విచ్చేసిన డాక్టర్ జాన్ సుకుమార్ పరిశోధన పద్ధతులపై అద్భుతమైన ప్రసంగం తో పాటు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. మరో ముఖ్య వక్త డాక్టర్ శ్యాం కుమార్ పరిశోధన నివేదికలు రూపొందించడంలో మెలకువలపై అవగాహన కలిగించారు. ఈ కార్యశాలకు కన్వీనర్ డాక్టర్ ఇందూరు గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ దండు స్వామి, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, గ్రంథ పాలకుడు పూర్ణచందర్రావు, సీనియర్ అసిస్టెంట్ ఉదయ భాస్కర్, అధ్యాపకులు ప్రతిభ, డాక్టర్ నాగజ్యోతి, లావణ్య, రాజశేఖర్, దస్తప్ప, నిఖత్ ఫాతిమా, వసంత్ జాదవ్, స్థితప్రజ్ఞ, ఎం.ఏ ఇంగ్లీష్ విద్యార్థులు, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి యూనియన్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన

**టైమ్స్ అఫ్ వార్త చింతకాని**




ఎన్ హెచ్ ఎం, మరియు వైద్య ఆరోగ్యశాఖలో ఇతర విభాగాలలో విధులు నిర్వహిస్తున ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు రాకపోవడానికి నిరసిస్తూ ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎన్టియుసి యూనియన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సందీప్ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ గత రెండు నెలలుగా జీతాలు రాకపోవడం దురదృష్టకరమని తెలియజేశారు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అధ్యక్షులు వి కృష్ణారావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమాన పనికి సమాన వేతనం, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు ఉద్యోగి చనిపోతే మట్టి ఖర్చులతో పాటు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై సురేష్ జనరల్ సెక్రటరీ రాజ్యలక్ష్మి,నిర్మల జ్యోతి, సభ్యులు ఇందిరా,కవిత,రమేష్, దినేష్, రమ్య, శ్రీదేవి, వీర బాబు, విజయ్,ఇందిరా,కృష్ణవేణి,ఝాన్సీ,సుజాత,దేవయ్య,రాజ్యలక్ష్మి,శ్రీ వాణి ,నరేందర్, కిరణ్, ప్రవీణ్, రేణుక, హైమావతి, యుగంధర్, నాగుల్ మీరా, కిషోర్, అమీర్,పాల్గొన్నారు.

# యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలంలోని రైతులకు యూరియా కొరత లేదని, అన్ని సొసైటీలు మరియు ప్రైవేటు షాపులలో యూరియా పుష్కలంగా అందుబాటులో ఉందని వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.శుక్రవారం ఈ విషయంపై మాట్లాడుతూ... మండలంలోని మూడు సొసైటీల పరిధిలోనూ యూరియా నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను ఎప్పటికప్పుడు తెప్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.రైతులు తమకు అవసరమై నప్పుడు మూడు దఫాలుగా యూరియాను తీసుకోవాలని, ఒకేసారి ఎక్కువ మొత్తంలో ఇళ్లలో నిల్వ చేసుకోవద్దని ఆయన సూచించారు.రైతులకు అవసరమైనప్పుడు యూరియా ఖచ్చితంగా అందుబాటులో ఉంటుందని సిద్ధిరామేశ్వర్ హామీ ఇచ్చారు. వర్షాలు కురిసిన తర్వాత యూరియాకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని ఏవో వెల్లడించారు. ఈ నేపథ్యంలో, రైతులు ఒకేసారి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయవద్దని, ఇప్పటికే యూరియా నిల్వలు ఉన్న రైతులు అవసరం ఉన్న వారికి అందించాలని ఆయన కోరారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నందున ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఆయన తెలిపారు.




# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



**టైమ్స్ అఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం నాగులంచ గ్రామ పంచాయతీ పరిధిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఎస్సీ కాలనీ నందు ఏర్పాటు చేయడమైనది. ఈ ఆరోగ్య శిబిరంలో చిరు వ్యాధులకు మరియు సీజనల్ వ్యాధులైనటువంటి దగ్గు జ్వరము జలుబు మొదలైన జబ్బులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం అయినది. ఈ శిబిరానికి 54 మంది సద్వినియోగం చేసుకొని మందులు తీసుకొని వెళ్ళినారు అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది మరియు వైద్య సిబ్బంది ఆశలు కలిసి గృహ సందర్శన చేసుకుంటూ సీజన్లో ఏర్పడే డెంగు మలేరియా చికెన్ గున్యా జ్వరాలలో సంబంధించిన యాంటీ లార్వా మెథడ్స్ ను తిమోపాస్ ను పిచికారి చేసుకుంటూ గృహ సందర్శన చేసినారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ వేణుమాధవ్, సూపర్వైజర్లు జ్యోతిరత్న, కృష్ణారావు ,సిస్టర్స్ సుజాత, నర్సమ్మ, ఆశాలు చిన్న కవిత, పెద్ద కవిత ,ఉమా ,నాగేంద్ర, సరస్వతి, గ్రామపంచాయతీ సిబ్బంది పుష్ప, యశోద మొదలైన వారు పాల్గొన్నారు.

# విద్యార్థినిల సమస్యలను తెలుసుకున్న బిజెపి నాయకులు



**టైమ్స్ అఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో కస్తూర్బాయ్ బాలికల ఉన్నత కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మరియు తోటి బిజెపి నాయకులతో కలిసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని లేదా అని, అలాగే టాయిలెట్స్, నీళ్ల సదుపాయం మంచిగా ఉందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనానికి తయారు చేసే వారికి పలు సూచనలతో పాటుగా వారి వేతనాలు సకాలంలో అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. తర్వాత కళాశాల ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు స్పందిస్తూ ఇప్పటివరకు అన్ని విధాలుగా సౌకర్యకరంగానే ఉందని, భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మీ దృష్టికి తీసుకొస్తామని వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు, కుందం అనంతరెడ్డి,యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, పులి ప్రవీణ్, కొండా వెంకన్

# అద్దెలు చెల్లించక పోతే చర్యలు తీసుకుంటాం



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ లోని దుకాణాలకు అద్దెలు చెల్లించక పోతే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ హెచ్చరించారు. శుక్రవారం దుకాణాల కిరాయి దారులతో మాట్లాడారు.షాపుల ముందు ఏర్పాటు చేసిన అదనపు దుకాణాలు ,బండ్లు తొలగించాలని ఆదేశించారు.గాంధీ పార్క్ నిర్వహకుణ్ణి పార్క్ గురించి అడిగి తెలుసుకున్నారు.లీజుకు సంబంధించి పేపర్లు ఉంటే తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఉన్నారు.

# హైదరాబాద్ కు భారీగా తరలి వెళ్లిన మండల కాంగ్రెస్ శ్రేణులు



**టైమ్స్ అఫ్ వార్త చింతకాని**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో దేశంలో తొలిసారిగా గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో నేరుగా సమావేశం అయ్యేందుకు మరియు భారీ బహిరంగ పాల్గొనేందుకు చింతకాని మండలం నుంచి భారీగా వెళుతున్న బస్సును జండా ఊపి ప్రారంభించిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మరియు వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్దుర్కిలో దొడ్డి కొమరయ్య వర్ధంతి...



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

కల్దుర్కి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో కొమరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడని పలువురు కొనియాడారు.దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ సాధించు కున్నామ్మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సునీత ,కురుమ సంఘ అధ్యక్షులు సిరిగిరి రామ్,కార్యదర్శి గౌరుగొండ ,అశోక్ ,సభ్యులు నాగొండ మాధవరావు, రాములు, గంగాధర్, శివ, సాయి , ఈరు గొండ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామస్థాయి సమావేశానికి తరలివెళ్లిన కార్యకర్తలు



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశం మేరకు, తెలంగాణ కాంగ్రెస్ పిలుపునిచ్చిన గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తల సమావేశం శుక్రవారం హైదరాబాద్లో జరిగింది.ఈ సమావేశానికి మాక్లూర్ మండలం నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్ళారు.మాక్లూర్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు,నాయకులు కేంద్రంలో నుండి హైదరాబాద్కు బయలుదేరారు. ఈ కీలక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ తారీలి వెల్లిన వారిలో మాక్లూర్ సొసైటీ అధ్యక్షుడు బూరోళ్ల అశోక్, మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, మాజీ జెడ్పి టీసి నాగేష్. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి ప్రకాష్, మండల ముఖ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
05-07-2025



# " ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గాంధారి మండల కమిటీ ఎన్నిక"

## మండల అధ్యక్షులుగా తేజవత్ మోతిరంనాయక్.

## -ప్రధాన కార్యదర్శిగా బాధవత్ దశరత్.

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గ్రామీణ స్థాయిలో విస్తృతంగా బలోపేతం చేయడానికి జిల్లాలో ఈనెల ఆఖరిలోపు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసేందుకు కమిటీలు నిర్మించడం జరిగిందని కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం గాంధారి మండలంలో ఆల్ ఇండియా బంజారా నూతన కమిటీని జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ నాయక్,జిల్లా ఎన్నికల అధికారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతీసింగ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గాంధారి మండల అధ్యక్షులుగా తేజావత్ మోతీరాం,మండల ప్రధాన కార్యదర్శిగా బాధవత్ దశరథ్,మండల ఉపాధ్యక్షులుగా నేనావత్ శ్రీనివాస్,అంగోత్ ప్రకాష్,నేనావత్ గణేష్,జాయింట్ సెక్రెటరీగా దేవసొత్ రాందాస్,ధరావత్ దేవాల, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా ధరవత్ జేత్రం,కోశాధికారిగా మాలోత్ సర్దార్,గౌరవ అధ్యక్షులుగా జరుపుల జగ్మాల్ ను నియమించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో గాంధారి మండలంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘాన్ని బలోపేతం చేసి బంజారాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. తమకు కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రవణ్ నాయక్, సదర్ నాయక్,మోతిరం నాయక్,లాస్కర్ నాయక్, ఆనంద్ రావు,మోతిలాల్ నాయక్,మోహన్ నాయక్, రమేష్, ఓంకార్, హెమ్ సింగ్,గణేష్,దేవిసింగ్,ఆయా తాండల నాయక్, కార్బరిలు, తదితరులు పాల్గొన్నారు

# సిద్ధచెరువులో మునిగి యువకుడు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం ధర్మారం గ్రామ శివారులోని సిద్ధచెరువులో ప్రమాదవశాత్తు మునిగి మేకల ప్రశాంత్ అనే యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనతో ధర్మారం గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసునమోదు చేసుకుని,అన్ని కోణాల్లోనూ విచారణ జరుపు తున్నట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు. యువకుడి మృతికి గల కారణాలు, ప్రమాదం జరిగిన తీరుపై పూర్తి వివరాలు శవపరీక్ష నివేదిక అందిన తర్వాతే తెలుస్తాయని ఎస్సై వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

# కలెక్టరేట్లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఇతర అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు వర్ధంతి వేడుకలో పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం

## మండల అధ్యక్షుడిగా మోతిరామ్ ఏకగ్రీవ ఎన్నికైన సందర్భంగా సన్మానం

## మండల లాభానా యూత్ అధ్యక్షులు బస్సి నర్సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ జిల్లా అధ్యక్షుడు , రాష్ట్ర జనరల్ సెక్రటరి మోతి సింగ్ ఆధ్వర్యంలో గాంధారి మండల బంజార మండల అధ్యక్షుడు బోట్టు మోతిరాం ఏకగ్రివంగా ఏన్నుకోన్నారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షుడుని గాంధారి మండల లాబాన యూత్ అధ్యక్షుడు బస్సి నర్సింగ్ శాలువా కప్పి సన్మానం చేశారని ఆయన తెలిపారు. వారితో పాటు ఉన్న సభ్యులందరికీ సన్మానించడం జరిగిందని అయినా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గాంధారి సోషైటి డైరెక్టర్ రాథోడ్ నైహ్రూ, సంక్రం నాయక్ ,కారోబారి బిచ్చం నాయక్ , తదితరులు పాల్గొన్నారు.


# 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రుశేగాం భూమయ్య మాట్లాడుతూ. ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి అనేక ఉద్యమాలు పోరాటాలు ఆత్మబలిదానాలు వాళ్లనే వర్గీకరణ సాధ్యమైందని ఆయన తెలిపారు. జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు భూమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాశిరం జిల్లా కార్యదర్శి సురేష్ బాన్సువాడ నియోజకవర్గ కార్యదర్శి సాయిలు రాములు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గండివేట్‌లో ఘనంగా మొహరం వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో శుక్రవారం రోజు కులమతాలకు అతీతంగా సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులందరూ కలిసి, ఎంతో భక్తిశ్రద్ధలతో మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అద్భుతమైన మత సామరస్యం గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టిందని వారు పేర్కొన్నారు. గండివేట్ గ్రామ ప్రజలు కాశీందుల పీర్ల పట్ల అపారమైన విశ్వాసం కలిగి ఉన్నారు. ఈ పీర్లను మొక్కుకుంటే కోరికలు నెరవేరుతాయని వారి ప్రగాఢ నమ్మకం అని,అందుకే ప్రతి సంవత్సరం, మొహరం సందర్భంగా శుక్రవారం నాడు కాశీందుల పీర్ల సవారిని అత్యంత వైభవంగా నిర్వహిస్తాము అని తెలిపారు. ఈ సవారి ఉమ్మడి జిల్లాల్లో మరెక్కడా లేని విధంగా ప్రత్యేకంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతుందని గ్రామస్తులు సగర్వంగా చెబుతున్నారు. ఈ వేడుకలు గండివేట్ గ్రామం యొక్క గొప్ప సంస్కృతిని, ప్రజల ఐక్యతను మరోసారి చాటిచెప్పాయి. భక్తులు, పరిసరాల గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ కు తరలి వెళ్లిన గాంధారి మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రోజు హైదరాబాద్ తరలి వెళ్లినట్లు గాంధారి మండల ఏఎంసీ చైర్మన్ పరమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 45 గ్రామాల అధ్యక్షులు, బూత్ నాయకులు ఆత్మీయ సమ్మేళ్ళనికి వెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి : బిజెపి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవడం లేదని ప్రతి పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేసే బాధ్యత సంబంధిత విద్యాశాఖ అధికారులపై ఉంటుందని బాన్సువాడ ఎంఈఓ నాగేశ్వరరావు ని చెప్పడం జరిగింది. శుక్రవారం బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థలలో తప్పనిసరిగా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలని విద్యా కు చట్టంలో ఉందని కానీ ఏ పాఠశాల యజమానులు సైతం ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని. ప్రవేట్ పాఠశాల యజమానులు విద్యా పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని . కొన్ని ప్రైవేటు పాఠశాలలో కనీస వసతులు లేవని. క్వాలిఫైడ్ లేని టీచర్లతో విద్యాబోధన ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని. పాఠ్యపుస్తకాల పేరుతో విపరీతమైన డబ్బులు వసూలు దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని. కోరుతూ బిజెపి నాయకులు మండల విద్యాధికారిని కోరడం జరిగింది. లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తృప్తి ప్రసాద్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు, తదితరు, పాల్గొన్నారు.

# భవాని హాస్పిటల్ ఆధ్వర్యంలో తిప్పారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని భవానీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మండలంలోని తిప్పారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు భవాని హాస్పిటల్ నిర్వాహకులు బాదావత్ పాలేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు...గ్రామంలో నిర్వహించిన ఉత్సవ వైద్య శిబిరంలో 90 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యులు సురేష్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొసైటి అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం...




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని చిన్న కొడప్ గల్ సొసైటి అధ్యక్ష కార్యదర్శులు జార నాగిరెడ్డి, హన్మండ్లు కు పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామస్థులు శుక్రవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ మాట్లాడుతూ దీర్ఘకాలిక రుణాల వసూళ్లలో చిన్న కొడప్ గల్ సొసైటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోప్రథమ స్థానంలో నిలిచి అవార్డ్ ను అందుకుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానం సాధించినందుకు గాను అధ్యక్ష,కార్యదర్శులకు సన్మానం చేశామని తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు అందుబాటులో ఉండి రైతులకు సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. రుణ గ్రహీతలకు అవగాహన కల్పించి సమయానికి అప్పులు చెల్లించే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులకు సకాలంలో పంట రుణాలు,ఎరువులు ,విత్తనాలు అందజేస్తున్నారని తెలిపారు. అలాగే సొసైటి అ ధ్వర్యంలో చిన్న కొడప్ గల్, పారడ్పల్లి, కాటేపల్లి, అల్లాపూర్, బుర్నాపూర్, ధర్మారం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి,జొన్నలు కొనుగోలు చేసి రైతులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం సహకారవారోత్సవాల్లో భాగంగా కాటేపల్లి గోదాం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు గంగాగౌడ్ , జీపి కార్యదర్శి ప్రదీప్,డైరెక్టర్లు పెంటయ్య, సాయిలు,రైతులు శంకర్, చాంద్పాషా, రమేష్,రవీందర్,మొగులయ్య,సొసైటి సిబ్బంది రమేష్,,సాయిలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## దంతాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవరెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలంటూ దంతాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన దాట్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి, తరగతుల్లో బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ నూతన విద్యార్థులకు ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. వందేమాతరం ఫౌండేషన్ అందించిన పలకలతో అక్షరాభ్యాసం జరిగింది. అలాగే, ఉపాధ్యాయుడు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు నోటుబుక్స్, స్టేషనరీని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాట్ల ఉన్నత పాఠశాల హెచ్ఎం కె. కృష్ణయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎస్కె పాషా, ఉపాధ్యాయులు చింతల సురేష్, కె.రవీందర్, జి.అనిత, కె.కవిత, సిహెచ్.రామచంద్రు, జె.అపర్ణ, సిఆర్పి కవిత, అంగన్వాడి టీచర్ కలమ్మ, స్కావెంజర్ ఉమా పాల్గొన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్న బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు పెరిగిందని హెచ్ఎం ఎస్కె పాషా తెలిపారు. గ్రామీణ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచాలని అధికారులు సూచించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
05-07-2025
5

# రెండు లారీలు ఢీ.. ముగ్గురి సజీవ దహనం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రెప్పపాటులో మూడు నిండు ప్రాణాలు అ గ్నికి ఆహుత య్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ మృత్యువాత పడ్డారు. ఈ హృ దయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజి సమీపంలోని జాతీయ రహదారి 563పై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం, జోద్‌పూర్, కేజర్ల ప్రాంతానికి చెందిన రాజురాం చౌదరికి ఇద్దరు కుమారులు. లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం నడుపుకుం టూ జీ వనం సాగిస్తున్నారు. అందులో భాగంగానే చేపల దాణా కోసం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ వెళ్లిన తండ్రి, చిన్న కుమారుడు సర్వణ్ రాం (23) రెండు లారీలతో విజయ వాడ నుంచి రాజస్థాన్‌కు లారీలతో బ యల్దేరారు. కుమారుడు లారీ ముందు వస్తుండగా పది నిమిషాల వ్యవధిలో తండ్రి లారీ వెనుక నుంచి వస్తోంది. అదే క్రమంలో వరంగల్ జి ల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి పరిధిలోని రాంనాథ్ తండాకు చెం దిన గుగులోత్ గణేష్ (30) కరీంనగర్ నుంచి గ్రానైట్ లోడుతో కాకినాడకు వెళ్తున్నాడు. మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజీ సమీపంలో సర్వణ్ రాం నడుపుతున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కరీంనగర్ నుంచి కాకినాడకు గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాళ్లు క్యాబిన్లపైకి దూసుకురావటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి డ్రైవర్లు గుగులోత్ గణేష్, సర్వణ్, రాం క్లీనర్ బర్గత్ ఖాన్ (23) సజీవ దహనమయ్యారు. స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో కొడుకు లారీ వెనకాలే వస్తున్న తండ్రి రాజురాం చౌదరి తన కుమారు డి వాహనం ప్రమాదానికి గురైనట్లు గుర్తించాడు. మృతుడు గణేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. క్లీనర్ బర్గత్ ఖాన్‌కు కూడా ఇటీవలే వివాహమైనట్లు తెలుస్తోంది. జాతీయ రహదారిపై లారీలు దహనమవుతుండటంతో రెండు వైపులా భారీగా వాహనాలు నిలిపోయాయి. రాకపోకలకు అంతరాయం కలుగకుండా అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సిఐ రాజ్ కుమార్, ఎస్ఐలు బొలగాని సతీష్, గంద్ర సంతోష్ జెసిబిల సహాయంతో ప్రమాదానికి గురైన లారీలను పక్కకు జరిపి ట్రాఫిక్‌ను పునరిద్ధరించారు. మృతుడు గణేష్ భార్య అనసూర్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## బిచ్కుంద మున్సిపల్ కమిషనర్‌కి మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీస్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషన ర్ కి బిచ్కుంద టౌన్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికు లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బిచ్కుంద మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటు న్నామని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో కమిషనర్కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు. సురేష్ గొండ పాల్గొని మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని. పిఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యం కల్పించి కనీస వేతనం. 26వేల రూపా యలు ఇవ్వాలని. ప్రతి నెల ఐదవ తేదీలోపు వేతనాలు చెల్లించాలని. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ సందర్భంగా సురేష్ గొండ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. బిచ్కుంద మున్సిపల్ కార్మికుల సంఘం. అధ్యక్షులు. భూమయ్య. ప్రధాన కార్యదర్శి. రాజు. కార్మికులు. సాయిలు. సాయిరాం. తదితరులు పాల్గొన్నారు

## బాన్సువాడలో సక్రమంగా పింఛన్లు పంపిణీ చేయడం లేదని ఆరోపిస్తూ

### పింఛన్లు పంపిణీ చేయడం లేదని ఫిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో గత మూడు నెలల నుండి పెన్షన్ దారులకు రెండు మూడు రోజులు మాత్రమే పెన్షన్ పంపిణి చేసి తరువాత పెన్షన్స్ ఇవ్వడం లేదని గత మూడు నెలలుగా ఇదే విధాముగా చేస్తున్నారు అని ఇక నైనా సమయం పెంచి అందరికి పెన్షన్స్ అందేవిధంగా చూడాలని సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందచేసిన బారాసనాయకులు. ఈసందర్భంగా బారాస నాయకులు మాట్లాడుతూ బాన్సవాడ మున్సిపాలిటీ పరిధిలో 4886 మంది పెన్షన్ దారులు ఉ ండగా మూడు నాలుగు రోజులు మాత్రమే ఇచ్చి అయిపోయినాయి అని చెప్పడం జరుగుతుంది అని దీని వలన కేవలం యాభై శాతం మందికి మాత్రమే పెన్షన్స్ అందుతున్నాయి అని మిగతావారికి ప్రతి నెల ఇదే విధంగా జరగడం వలన మూడు నెలలు పెన్షన్స్ తీసుకోక పోతే ప్రభుత్వం పెన్షన్స్ కట్ చేస్తుంది అని ఈ విషయన్ని దృష్టిలో ఉంచుకొని పెన్షన్ ఇచ్చే గడువు ని పెంచి అందరికి పెన్షన్స్ అందేవిధంగా చూడాలి అని, మూడు నెలలుగా పెన్షన్స్ అందని వాళ్లకు ఇంకో నెల సమయం ఇవ్వాలని సబ్ కలెక్టర్ ని కోరిన బి ఆర్ ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మొచి గణేష్,శివ సూరి, సకలి మహేష్, గాండ్ల కృష్ణ, సాయిలు, ఎస్.కె మౌలా, అనిల్ మాన్య, రాము, గోపి, తదితరులు, పాల్గొన్నారు.

## న్యాయ సమరభేరి బహిరంగ సభకు ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



హైదరాబాద్ మహానగరంలోని ఎల్బీ స్టేడియం ఆవరణలో నిర్వహించే తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి బహిరంగ సభలో పాల్గొనడానికి మాజీ శాసనసభ్యులు బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రత్యేక వాహనాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం నుండి బయల్దేరారు. బాన్సువాడ నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, హైదరాబాద్కు బయలుదేరి వెళ్లారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలు మూసివేసిన విద్యాశాఖ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు శుక్రవారం నాడు బాన్సువాడలో విద్యాశాఖ అనుమతులు లేకుండానడపబడుతున్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలను మూసి వేయడం జరిగింది, తదుపరి అనుమతులు వచ్చే వరకు పాఠశాలను నడపరాదని శ్రీ చైతన్యపాఠశాలయాజమాన్యానికి తెలియజేయనైనది, అదేవిధంగా, తల్లిదండ్రులకు కూడా విజ్ఞప్తి, పాఠశాలకువిద్యాశాఖఅనుమతులు వచ్చేవరకు ఎవరు కూడా ఆ పాఠశాలలో విద్యార్థులను చేర్పించవద్దని బాన్సువాడ మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు .

## కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతిని బాన్సువాడ డివిజన్ కురుమ కుల బాంధవులు కుల పెద్దలు శుక్రవారం నాడు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ గడ్డ పార్వగొండ , బా న్స వాడ డివిజన్ కురుమ సంఘం అధ్యక్షులు గంగుల గంగారం , కామారెడ్డి జిల్లా కురుమ యువజన సంఘం ఇంచార్జ్ జల్దీవార్ రమేష్, బాన్సువాడ మున్సిపాలిటీ కౌన్సిలర్ సరిత నర్సుగొండ, బాన్సువాడ మండలం కురుమ సంఘం మాజీ అధ్యక్షులు బీరుగొండ , అలాగే రాంపూర్ కురుమ విట్టల్ , బోర్లం రాజేష్ , కురుమ కుల బాంధవులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి బహిరంగ సభకు బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ
హైదరాబాద్ మహానగరంలోని ఎల్బీ స్టేడియం ఆవరణలో నిర్వహించే తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి బహిరంగ సభలో పాల్గొనడానికి బాన్సువాడ శాసనసభ్యులు ,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రత్యేక వాహనాల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటి నుండి బయల్దేరారు. బాన్సువాడ నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, హైదరాబాద్కు బయలుదేరి వెళ్లారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉత్తమ సింగిల్ విండో సొసైటీగా ఉత్తునూర్

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



మండలంలోని ఉత్నూర్ సింగిల్ విండో సొసైటీ జిల్లాలో ఉత్తమ సొసైటీగా నిలిచింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మాడిగేజ్, ఎల్టిలోన్ రికవరీ వసూళ్లలో ఐదవ స్థానంలో నిలిచింది. రైతుల రుణాల అందజేత, రుణాల రికవరీలో జిల్లాలోని ప్రథమ స్థానం సాధించడం పట్ల శు క్రవారం సొసైటీ కేంద్రంలో సొసైటీ చైర్మన్ ఖాట్మండీ ప్రభాకర్ రావు ను సొసైటీ డైరెక్టర్లు, సీఈవో, రైతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. సొసైటీ పాలకవర్గ సభ్యుల సహకారం, రైతుల సహకారం వల్ల జిల్లాలోని సొసైటీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సొసైటీ పాలకవర్గ సభ్యులకు, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాం చందర్రావు, మెడికల్ వెంకట్రావు, ఏం. రాజేందర్, గోగునూర్ బాలయ్య, కృష్ణారావు, మానంజి వినోద్, కరికాడ రాజు, శివకుమార్, జంగం రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్మీ జవాన్‌ను సన్మానించిన ఏఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లబాద్ మండలంలో గల బొమ్మన్ దేవ్ పల్లి గ్రామంలో ఇండి యన్ ఆర్మీ జవాన్ మోదుగల బాలరాజు కు ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ మనల్ని మన దేశాన్ని కాపాడే ఇండియన్ ఆర్మీ సైనికులు నిజమైన దేశ భక్తులని,ఇండియా పాకిస్తాన్ యుద్ధం అనంతరం స్వంత గ్రామానికి విచ్చేసిన మోదుగల బాలరాజ్ సేవలు మన దేశానికి ఎంతో అవసరమని, ఇండియా బర్డర్ లో ఉండి దేశం కోసం పనిచేస్తున్న సైనికులను గౌరవించుకోవాల్సిన మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగమయ్య, రెడ్డి సత్యనారా యణ,రెడ్డి పర్వయ్య,లక్ష్మణ్,నీరడి దత్తు, సాయగౌడ్,పెంటల మోహన్,శ్రీనివాస్, హనుమండ్లు, నాగరాజు బాలయ్య, సాయిలు తదితరులు, పాల్గొన్నారు.

## అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలి..

### టిఆర్ఎస్వి మాజీ నేత ఎర్రవటి సాయిబాబా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
ప్రభుత్వ ఉద్యోగాల కోసం "హలో నిరుద్యోగి.ఛలో సెక్రటేరియట్" కు పిలుపు ఇచ్చిన విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం అప్రజా స్వామీకం, ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇది నిదర్శనం.అరెస్టు చేసిన వారందరినీ తక్షణమే విడుదల చేయాలని, మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామన్న హామీని వెంటనే నిలుపుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టిఆర్ఎస్వి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవటి సాయిబాబా శుక్రవారం ఒక ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కోటపల్లి తహసిల్దార్ ఆఫీస్‌లో ఎసిబి దాడులు

జిల్లాలోని కోటపల్లి మండలంలో పట్ట పాస్‌పుస్తకంలో దొర్లిన తప్పులను సవరించేందుకు ఒక రైతు వద్ద డబ్బులు డిమాండ్ చేసిన డిప్యూటీ తహసిల్దార్ నవీన్‌కుమార్, అంజి అనే వ్యక్తిని ఎసిబి అధికారులు శుక్రవారం వల పన్ని పట్టుకున్నారు. భీమారం మండలానికి చెందిన ఒక రైతుకు సంబంధించిన భూమి రాజారాం శివారులో 20 గుంటల భూమి ఉంది. పట్టా పాస్ పుస్తకంలో తప్పులు దొర్లడంతో సరిచేయాలని బాధిత రైతు దరఖాస్తు చేశాడు. అయితే, అందుకు డిప్యూటీ తహసిల్దార్ నవీన్‌కుమార్ రూ.15 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేయగా తన వద్ద లేవని ఆ రైతు వెళ్లిపోయాడు. దీంతో మరునాడు డిటి ఫోన్ చేయగా తన వద్ద అంత డబ్బు లేదని చెప్పాడు. అయితే, ఆఫీసుకు రావాలని..మాట్లాడుకుందాం అని డిటి చెప్పటడంతో బాధిత రైతు వెళ్లాడు. తనకు రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ డిటి చేయడంతో బాధితుడు ఎసిబిని ఆశ్రయించాడు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
05-07-2025
6

# బాసర ట్రిపుల్ ఐటీలో నిజామాబాద్ విద్యార్థుల కీర్తి పతాకం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ (ట్రిపుల్ ఐటీ) ప్రవేశాల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుత విజయం సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన విద్యార్థుల్లో అత్యధిక సంఖ్యలో ఈ జిల్లాకు చెందిన వారే ఉండటం గర్వకారణంగా నిలిచింది. ఈ ఏడాది బాసర ట్రిపుల్ ఐటీలో మొత్తం 1690 మంది విద్యార్థులు ప్రవేశానికి అర్హత సాధించగా, నిజామాబాద్ జిల్లా నుంచి 297 మంది ఎంపికై రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారు. సంగారెడ్డి జిల్లా నుంచి 222 మంది, కామారెడ్డి జిల్లా నుంచి 128 మంది ఎంపికై వరుసగా రెండో, మూడో స్థానాల్లో నిలిచాయి. వనపర్తి జిల్లా మాత్రం కేవలం ఒక్క విద్యార్థితో చివరి స్థానంలో నిలిచింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థుల ఈ ఘనత జిల్లాలోని విద్యా సంస్థలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు గర్వకారణమని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లాకే , రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తారని ఆశిస్తున్నారు.



# నెలాఖరులోగా నామినేటెడ్ పదవులు భర్తీ..

(మొదటి పేజీ తరువాయి)..

జూలై నెలాఖరుకల్లా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్, మంత్రులు, టీపీసీసీ చీఫ్‌కు ఖర్గే స్పష్టం చేశారు. దీన్ని సమన్వయం చేసుకునే బాధ్యత పీసీసీ చీఫ్‌దేనని.. పార్టీ కోసం కష్టపడిన వారికి, సమర్థులకే పదవులు ఇవ్వాలని సూచించారు. 'ప్రభుత్వంపై పార్టీ ఫిర్యాదు చేయడం చూశాం గానీ, పార్టీపై ప్రభుత్వం ఫిర్యాదు చేయడం ఇక్కడే చూస్తున్నా' అని ఖర్గే వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌కు ఖర్గే సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని, కాపాడుకోవాలని చెప్పారు.

## పార్టీ పదవులను తేలికగా తీసుకోవద్దు: సీఎం

నేతలు పార్టీ పదవులను తేలికగా తీసుకోవద్దని సీఎం రేవంత్ సూచించారు. పార్టీ పదవులతో గుర్తింపు, గౌరవం దక్కుతాయని, రాజకీయాల్లో ఎదుగుదలకు దోహదపడతాయని చెప్పారు. భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరుగుతాయని, ఎక్కువ మందికి అవకాశాలు వస్తాయని వివరించారు. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని కోరారు. అందరూ



కష్టపడి పనిచేసి.. కాంగ్రెసను రెండో సారి అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో వచ్చే పదేళ్లూ కాంగ్రెస్‌దే అధికారమని ధీమావ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ మాట్లాడుతూసామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు

## సామాజిక న్యాయ సూత్రం ఎజెండాగా పరిపాలన

## ప్రజా ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలా? :

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు పన్నుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. రాజ్యాంగం ఒక పుస్తకం కాదు అది అద్భుత గ్రంథమని ఆయన చెప్పారు. రాజ్యాంగ మార్పుపై ప్రస్తుతం దేశంలో సైదాంతిక పోరాటం జరుగుతున్నదని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సామాజిక సమరభేరి సభలో భట్టి మాట్లాడారు. రాజ్యాంగ రక్షణ కోసం కాంగ్రెస్, ఇండియా కూటమి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని వివరించారు. అందుకు భిన్నంగా బీజేపీ, ఎన్డీఏ కూటమి రాజ్యాంగాన్ని మార్చేందుకు పోరాటం చేస్తున్నాయని గుర్తుచేశారు. దేశ ప్రజల ఆలోచనలతో పాటు గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆలోచనలను రాజ్యాంగంలో పొందుపరిచారని గుర్తు చేశారు. రాజ్యాంగమే లేకపోతే ఈ దేశంలోని పేదలు,సామాన్యులు, గిరిజనులు, దళితులకు, బల హీన వర్గాలకు ఎలాంటి హక్కులు ఉండేవి కావ న్నారు. దేశ సంపద, అవకాశాలు దేశంలోని ప్రజలం దరికీ సమానంగా ఉండాలని కాంగ్రెస్ భావిస్తోందని తెలిపారు. రాజ్యాంగానికి చిన్న ఇబ్బంది జరిగిన దేశంలోని సామాన్యులు హక్కులు కోల్పోతారని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయ సూత్రాన్ని అమలు చేసేందుకు అనేక రకాల సంక్షేమ కార్యక్ర మాలను రాష్ట్రంలో తీసుకువచ్చిందని వివరించారు. పదేండ్లపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ అడ్డగోలుగా దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రెండు లక్షల రుణమాఫీ కింద 69 లక్షల రైతు కుటుంబాలకు రూ. 21,832 కోట్లను చెల్లించామన్నారు. రైతు భరోసా కింద అన్నదాతలకు పెట్టుబడి సాయం కోసం కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. క్వింటాల్ వరి ధాన్యానికి రూ. 500 బోనస్, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ. 5 లక్షల రూపాయలు ఇస్తున్నామని పేర్కొన్నారు. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పథకం కింద రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రూ. 13,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తు న్నామన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను తట్టుకోలేక ఏడుస్తూ విమర్శలు చేసే వారి గురించి కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

# డ్రై డే... ఫ్రైడేలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, కమిషనర్ సార్ 3వ వార్డు (కొయ్యగుట్ట)లో జరిగిన "డ్రైడే - ఫ్రైడే" కార్యక్రమాన్ని శుక్రవారం నాడు సందర్శించారు. ఈ సందర్శనలో, కమిషనర్ శ్రీహరి రాజు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేయిస్తూ నిరు నిల్వ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేసారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# చిన్న మండవలో విషాదం

## మున్నేరు వరదలో ఇద్దరు యువకుల మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని





మున్నేరు నదిలో ద్విచక్రవాహనాన్ని కడగడానికి వెళ్లిన నలుగురు యువకుల్లో ఇద్దరు వరద నీటికి కొట్టుకొని పోయి మృతి చెందారు. ఇద్దరు సురక్షితంగా బయట పడ్డారు. మృతి చెందిన యువకులు నంద కిషోర్ (18), నాగ గోపి (22) అన్నదమ్ములు కావటంతో వారి కుటుం బంలో తీవ్ర విషాదం అలముకుంది. ఈ ఘటన చిన్న మండవ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే రెవెన్యూ, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎండీఓ చుంచు శ్రీనివాసరావు, ఎస్ఐ నాగుల మేర, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సోయం రఘు, జయకృష్ణ, పోలీసు సిబ్బంది మృతదేహాల కోసం గాలింపు చర్యల్లో పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

## మూడు గంటలపాటు అంతరాయం

## నిలిచిన ఎక్స్‌ప్రెస్ రైళ్లు

మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్‌లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నగరంలోని బోయపల్లి గేట్ వద్ద 6వ నంబర్ బోగి పట్టాలు తప్పినట్టు లోకో పైలట్ గుర్తించి రైలును నిలిపివేశారు. సుమారు 20 మీటర్ల మేర స్లీపర్ (సిమెంటు పట్టాలు)పై రైలు వెళ్లింది. గూడ్స్ రైలు రామగుండం నుంచి తమిళనాడుకు వెళు తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో మహబూబ్‌నగర్-కర్నూలు మార్గంలో మూడు గంటలుగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. చెంగల్‌పట్టు, హంద్రీ, మైసూర్, సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. పట్టాలు తప్పిన



గూడ్స్ రైలు వద్ద మరమ్మతులు చేపట్టేందుకు కాచిగూడ నుంచి యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్‌ను అధికారులు రప్పించారు.

# మరణించిన యువకులపై ఉప ముఖ్యమంత్రికి దిగ్భ్రాంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి చెందిన నాగ గోపి (23), నంద కిషోర్ (19) మున్నేరు వద్ద వరద ప్రవాహంలో గల్లంతై మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాసిమల చిన్న వెంకటి, సుభద్ర దంపతుల కుమారులు అయిన ఈ ఇద్దరు యువకులు బైక్ కడగటానికి వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. విషయం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పరసగాని వెంకట్రాములు ద్వారా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు సమాచారం మేరకు భట్టి విక్రమార్క దృష్టికి వెళ్లింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి," అని తెలిపారు.

# కాంగ్రెస్ దోపిడీకి తెలంగాణ అక్షయపాత్ర

(మొదటి పేజీ తరువాయి)..

ఉన్న అసలైన ప్రశ్న ఒక్కటే ఖర్గే, కాంగ్రెస్ పార్టీ ఏ మొహం పెట్టుకుని సభ నిర్వహించిందని ప్రశ్నించారు.వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లాకే , రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తారని ఆశిస్తున్నారు.



# దేశానికి ఆదర్శంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)..



ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలదో యడం అసాధ్యమనీ, బీజేపీ బలపడుతుందే తప్ప కాంగ్రెస్‌కు అవకాశం లేదన్న పరిస్థితులను హస్తం కార్యకర్తలు తారుమారు చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ఆత్మ అని అన్నారు. అర్థబలం ఉండి, స్థిరంగా పాతుకుపోయినట్టు కనిపిం చిన గత బీఆర్ఎస్ సర్కార్‌ను, కేంద్రంలో అప్పటికే అధికారంలో ఉన్న బీజేపీని కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలి పించారనీ, ఈ విజయంలో కార్యకర్త ల కష్టం ఉందని చెప్పారు. రాష్ట్రంలో పేదలు, రైతు లు, యువత, మహి ళలు అన్ని వర్గాల కోసం అనేక సంక్షేమ, ఉద్యోగ, ఉపాధి కార్యక్రమాలు అమలు చేస్తు న్నామని వివరించారు. కాంగ్రెస్ చెప్పిందే చేస్తుందనీ, దానిలో భాగంగానే గిగ్ వర్కర్ల కోసం చట్టం రూపొందించామని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం బాగా పని చేస్తున్నదని ప్రశంసించారు. రాష్ట్రంలో కులగణన చేయటం ద్వారా దేశంలో అనివార్యంగా కులగణన చేసే పరిస్థితిని కాంగ్రెస్ సృష్టించిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పోరాడుతుంద న్నారు. పార్టీకి మరింత బలాన్నిచ్చి, సామాజిక న్యాయ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. సభకు టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# సదాశివనగర్ ఎస్సైగా పుష్పరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండల ఎస్సైగా పుష్పరాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సదాశివనగర్ ఎస్సైగా విధులు నిర్వహించిన రంజిత్ కుమార్ దేవునిపల్లి ఎస్సైగా బదిలీపై వెళ్లగా రాజంపేట ఎస్సైగా విధులు నిర్వహించిన పుష్పరాజ్ సదాశివ నగర్‌కు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి సిబ్బంది స్వాగతం పలికారు

